

## • మత్స్య గుహ!

సాగర గర్భంలో సాహస యాత్రలో ఎన్నో అద్భుతాలు ఎదురవుతూ ఉంటాయి. ఆ అద్భుతాల్లో కెల్లా అరుదైనది ఈ మత్స్య గుహ. కడలి ఒడిలో కలిసి తిరుగాడే చేపల గుంపు మధ్య ఓ సాగర యాత్రికుడు గుట్టుగా విహరించడం ముచ్చటగా ఉంది కదూ! ఈ కమనీయ దృశ్యాన్ని ఫొటోగ్రాఫర్ బెంజమిన్ యావర్ (చిలీ) తన కెమెరాలో బంధించాడు. సముద్ర గర్భంలో క్లిక్‌మనిపించిన ఈ చిత్రాన్ని ఇంటర్నేషనల్ అవార్డు వరించింది. నేచర్ ఫొటోగ్రఫీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ చిత్తరువు ఎంపికైంది.